రవాణా విద్య

1. రవాణా నిర్వహణ చాలా వరకు _____ పై ఆధారపడి ఉంటుంది.
2. బాగా ఆలోచించి రూపొందించిన భద్రతా చర్యల వల్ల _____నివారించడం సాధ్యమవుతుంది.
3. ప్రవేశం నిషేధించే సంకేతం ఉన్న రోడ్డు మీదకు _____.
4. మోటారు సైకిళ్లు, స్కూటర్లను నడిపే వారికి_____ తప్పనిసరి.
5. జీబ్రా క్రాసింగ్ గుర్తులు _____ ఉద్దేశించి ఏర్పాటు చేస్తారు.
6. సైకిల్ వెనకాల _____ తప్పనిసరిగా ఉండాలి.
7. సైకిల్ మీద వెళ్తున్నప్పుడు _____ చేయకుండా అకస్మాత్తుగా ఆగకూడదు.
8. వాహనాలపై వెళ్లేవారు _____ క్రాసింగ్ గుర్తులున్న చోట నెమ్మదిగా కదలాలి.
9. ముందున్న వాహనాన్ని దాటాలంటే _____ వైపునుంచే దాటాలి
10. రోడ్డుపై వాహనాలు నడిపేటప్పుడు ఇతర వాహనాలకు కనీసం _____ అడుగుల దూరంలో ఉండాలి.
11. ద్విచక్ర వాహనంపై వెళ్తున్నప్పుడు _____ లను అకస్మాత్తుగా వేస్తే ప్రమాదకరం.

జవాబులు

1.రవాణా విద్య; 2. రోడ్డు ప్రమాదాలను; 3. ప్రవేశించరాదు; 4. డ్రైవింగ్ లైసెన్స్; 5. పాదాచారులను; 6. ఎర్రటి రిఫ్లెక్టర్; 7. సంజ్ఞ; 8. జీబ్రా 9. కుడి; 10. మూడు; 11. బ్రేకు.

ముఖ్య ప్రశ్నలు

2 మార్కులు

1. సైకిళ్లను ఉపయోగించడంలో అవసరమైన మూడు భద్రతా చర్యలను తెలపండి?
2. మోటారు సైకిళ్లను, స్కూటర్లను (ఇంధనంతో నడిచే వాహనాలను) ఉపయోగించేవారు తీసుకోవాల్సిన జాగ్రత్తలేవి?

1 మార్కు

1. రోడ్లను ఉపయోగించడంలో భద్రతా చర్యలు ఎందుకు అవసరం?